- రామేశ్వరం బ్లాస్ట్ కీలక నిందితుడి అరెస్ట్
- కోటాలో మరో నీట్ విద్యార్థిని ఆత్మహత్య
- కేజ్రీవాల్‌కు మరో 4 రోజులు ఈడీ కస్టడీ
- విక్రమ్-1 స్టేజ్-2 పరీక్ష విజయవంతం
- శివసేన (షిండే)లో చేరిన నటుడు గోవిందా

..లోపలి పేజీల్లో



# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA




## 2023-24 భళా

ఈ ఆర్థిక సంవత్సరం దుమ్మురేపిన దేశీయ స్టాక్ మార్కెట్లు

ఘనంగా వీడ్కోలు పలికిన సూచీలు

ఆల్‌టైమ్ హై రికార్డుల మోత

లక్షల కోట్లకు పెరిగిన మదుపరుల సంపద › 9


శుక్రవారం FRIDAY 29.3.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10 + 4 Pages: 10 + 4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 294 ‖ వెల (Price) రూ.6.50 | చవితి

శుక్రవారం, సూర్యోదయం: 6-13, సూర్యాస్తమయం: 6-29. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం తిథి: చవితి రాత్రి 8-21 వరకు. నక్షత్రం: విశాఖ రాత్రి 8-36 వరకు. వర్జ్యం: రాత్రి 12-51 నుంచి రాత్రి 2-33 వరకు. రాహుకాలం: ఉదయం 10-49 నుంచి పగలు 12-20 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-40 నుంచి ఉదయం 9-29 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-45 నుంచి పగలు 1-34 వరకు. అమృతకాలం: ఉదయం 11-04 నుంచి పగలు 12-48 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


### • తడి కోసం తపన



ట్యాంకర్ నీటితో పంటను కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడుతున్న ఈయన గుత్తి యాదయ్య. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం నక్కలపల్లికి చెందిన రైతు. చివరిదశలో నీళ్లందక పంట ఎండిపోయే పరిస్థితి వచ్చింది. దీంతో ఒక్కో ట్యాంకర్‌కు రూ.800 చెల్లిస్తూ పొలం తడిపేందుకు తండ్లాడుతున్నాడు. ఇప్పటివరకు 19 ట్యాంకర్లు తెచ్చి నీళ్లు పారిస్తే.. అర ఎకరం మాత్రమే తడిసిందని యాదయ్య చెప్పారు. రెండెకరాలు తడవాలంటే కనీసం 80 ట్యాంకర్లు అవసరమని, అయినప్పటికీ పంట దక్కుతుందన్న నమ్మకం లేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నాడు.

### • తాగునీటికి యాతన



మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్లలో తాగునీటి కోసం గ్రామస్థులు గురువారం ఆందోళనకు దిగారు. రోడ్డుపై ఖాళీబిందెలతో రాస్తారోకో చేశారు. పదేండ్లుగా తమ ప్రాంతంలో ఏనాడూ తాగునీటికి ఇబ్బంది ఎదురుకాలేదని, మిషన్ భగీరథ ద్వారా నీటిని సరఫరా చేశారని స్థానికులు చెప్పారు. పంచాయతీకాలనీ, బస్‌స్టాండ్ ఏరియాల్లో 20 రోజులుగా నీటి సరఫరా నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడం వల్లే ఆందోళనకు దిగినట్టు వారు తెలిపారు.

## పంటలు దక్కక యువరైతు ఆత్మహత్య

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘటన › 6



### ఏఈ, కెమిస్ట్ పరీక్ష వాయిదా

ఎన్నికల కోడ్ ముగిశాక తేదీల వెల్లడి: జెన్‌కో › 3

### నెట్ స్కోర్‌తో పీహెచ్‌డీ అడ్మిషన్


**2024-25 నుంచే అమల్లోకి**

**అన్ని వర్సిటీలకు ఆదేశాలు జారీ చేసిన యూజీసీ** › 7



### ఈ ఆదివారం బ్యాంకులు ఓపెన్

**31న పనిచేయనున్న అన్ని బ్యాంకుల శాఖలు** › 9



### ఇసుక స్థానంలో కొత్త పదార్థం!

**మట్టి, కార్బన్‌డయాక్సైడ్‌తో ప్రత్యామ్నాయ మెటీరియల్**

**ఐఐఎస్సీ-బెంగళూరు సృష్టి** › 7

**22% అధిక మన్నిక, దృఢత్వం**

**నిర్మాణ రంగంలో కొత్త విప్లవం**

**• నమస్తే తెలంగాణ ఎఫెక్ట్**

### 'ఎక్సైజ్' శిక్షణకు గ్రీన్ సిగ్నల్

వివరాలు తెప్పించుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

1న రిపోర్టు చేయాలని అభ్యర్థులకు ఆదేశాలు › 3







# మన తెలంగాణ..

**10 ఏండ్లలో 20 లక్షల నౌకరీలు**

# కొలువుల కోన

## ఉద్యోగ కల్పనలో మనమే టాప్

**కేసీఆర్ హయాంలో అన్నింటా అగ్రభాగాన..**



**1** దక్షిణ భారత్‌లో ఉపాధికల్పనలో తెలంగాణ ర్యాంక్

**2** పురుషులకు సంబంధించి ఉపాధి అవకాశాల్లో తెలంగాణ ర్యాంక్

**3** ఉపాధి కల్పనలో దేశంలో తెలంగాణ ర్యాంక్

*2004-14 మధ్య తెలంగాణలో కాంగ్రెస్ భర్తీచేసిన ప్రభుత్వ ఉద్యోగాలు 10,080*

*2014-23 మధ్య తెలంగాణలో బీఆర్ఎస్ భర్తీచేసిన సర్కారు కొలువులు 2,32,308*



### రాష్ట్రంలో ఉపాధి అవకాశాల వెల్లువ

**గణాంకాలతో తేల్చిచెప్పిన అంతర్జాతీయ కార్మిక సంస్థ**

**పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగాల జాతర**

**ప్రైవేటులో 17 లక్షలు.. ప్రభుత్వ రంగంలో 2.32 లక్షలు**

**ఉపాధిలో దక్షిణాదిన నం.1 రాష్ట్రంగా తెలంగాణ**

*"తెలంగాణ వస్తే నిరుద్యోగం తాండవిస్తుందని, ఉపాధి కల్పన మృగ్యం అవుతుందని దుష్ప్రచారం చేసిన వారికి చెంపపెట్టులాంటి వార్త ఇది."*

**కేసీఆర్ పాలనలో తెలంగాణ కొలువుల ఖిల్లాగా మారిందని మరోసారి తేటతెల్లమైంది. ఇదేదో స్థానిక సర్వేలు చెప్పిన విషయంకాదు. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌వో) తాజా నివేదికలో తేల్చిచెప్పిన నిజాలివి.**

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, మార్చి 28 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో ఉపాధి అవకాశాలు పెద్దయెత్తున పెరిగినట్టు ఐఎల్‌వో నివేదిక తెలిపింది. 2019లో ఉపాధి కల్పనలో 16వ స్థానంలో ఉన్న తెలంగాణ.. 2022 నాటికి మూడో ర్యాంకుకు ఎగబాకినట్టు వెల్లడించింది. 0.6 స్కోర్‌తో తెలంగాణ ఈ ఘనత సాధించినట్టు వివరించింది. అంతేకాదు దక్షిణ భారత దేశంలో ఎక్కువ స్థాయిలో ఉపాధి అవకాశాలు కలిగిన రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచింది. పురుషులకు సంబంధించి ఉపాధి అవకాశాల్లో తెలంగాణ దేశంలోనే రెండో స్థానంలో నిలవడం విశేషం.

ఉపాధి కల్పన జాబితాలో బీజేపీ డబుల్ › 7వ పేజీలో



# 'ఉపాధి' వేతనాల్లో అన్యాయం

**తెలంగాణలో కూలి రూ.300 మాత్రమే**

**వేతనాలు సవరించిన కేంద్ర ప్రభుత్వం**

**తెలంగాణ, ఏపీలో రూ.28 పెంపు**

**దక్షిణాదిన తెలుగు రాష్ట్రాల్లోనే తక్కువ**

| రాష్ట్రాల్లో ఉపాధి కూలి (రూ.) | |
|---|---|
| తెలంగాణ, ఏపీ | 300 |
| కేరళ | 346 |
| కర్ణాటక | 349 |
| తమిళ నాడు | 319 |
| హర్యానా | 374 |
| గోవా | 356 |
| పంజాబ్ | 322 |

హైదరాబాద్, మార్చి 28 (నమస్తే తెలంగాణ): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ ఆర్ఈజీఎస్) కార్మికుల వేతనాల పెంపులో తెలంగాణకు మరోసారి అన్యాయం జరిగింది. ప్రతిసారి జరుగుతున్న అన్యాయాన్ని ఈ సారైనా సరిచేస్తారని ఆశించినా నిరాశే ఎదురైంది. రోజువారీ వేతనం గరిష్ఠ మొత్తాన్ని ప్రతి ఏడాది మార్చిలో కేంద్రం ఖరారు చేస్తుంది. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ఎన్నికల సంఘం అనుమతితో గురువారం సవరించింది. వివిధ రాష్ట్రాలలో 4 నుంచి 10 శాతం వరకు వేతనాల్ని పెంచుతున్నట్టు ప్రకటించింది. తెలంగాణలో రోజు కూలీని రూ. 300గా ఖరారు › 2వ పేజీలో



సిరిసిల్ల జిల్లా సారంపల్లిలో సాగునీరందక ఎండిన పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న కేటీఆర్, నేతలు

# మేడిగడ్డ రిపేర్‌కు తీరికలేదా?

## సర్కారు ముందుకురాక లక్షల ఎకరాల్లో ఎండిన పంటలు

**సీఎం రేవంత్ ఢిల్లీకి చక్కర్లు కొడుతుండు**

**రైతులను మాత్రం పట్టించుకుంటలేడు**

**ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ తెచ్చిన కరువే**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా సారంపల్లిలో ఎండిన పంటల పరిశీలన**

రాజన్న సిరిసిల్ల, మార్చి 28 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరంపై కడుపు మంట, కేసీఆర్‌పై కండ్ల మంటతో 3 నెలలుగా మేడిగడ్డను రిపేర్ చేయించకపోవటం వల్లే లక్షల ఎకరాల పంటలు ఎండిపోయాయని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఇదే సీజన్‌లో కాళేశ్వరం ద్వారా మేడిగడ్డ నుంచి నీళ్లు ఎత్తిపోసి, మిడ్‌మానేరు, అన్నపూర్ణ, రంగనాయకసాగర్, తంగళ్లపల్లి మండలంలోని అన్ని చెరువులను నింపి సాగునీరిచ్చినట్టు గుర్తుచేశారు. మేడిగడ్డలో మూడు పిల్లర్లు కుంగితే రిపేర్ చేయించేందుకు సీఎంకు టైం సరిపోవటం లేదా? అని ప్రశ్నించారు. 3 పిల్లర్ల › 2వ పేజీలో

# అలా ఎంపీ టికెట్ ఇలా ఈడీ సమన్లు!

**శివసేన ఉద్ధవ్ ఠాక్రే వర్గం నేతకు షాక్**

**అభ్యర్థిత్వం ప్రకటించిన గంటకే తాఖీదు**

**కిచిడీ కేసులో అమోల్ కీర్తికర్‌కు నోటీస్**



ముంబై, మార్చి 28: మహారాష్ట్రలో శివసేన (యూబీటీ) నేతకు ఈడీ షాక్ ఇచ్చింది. ఉదయం 9 గంటలకు ముంబై ఆగ్నేయ లోక్‌సభ అభ్యర్థిగా అమోల్ కృతికర్‌ను పార్టీ ప్రకటించగా, 10 గంటలకు కిచిడీ కుంభకోణం కేసులో ఆయనకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈ కేసులో వచ్చే బుధవారం తమ ఎదుట విచారణకు హాజరు కావాలంటూ ఆదేశించింది. కొవిడ్ సమయంలో వలస కార్మికులకు కిచిడీ పంపిణీకి సంబంధించిన కాంట్రాక్టుల కేటాయింపులో రూ.6.37 కోట్ల అక్రమాలకు పాల్పడినట్టు కేసు నమోదైంది. దీనికి సంబంధించి గత ఏడాది సెప్టెంబర్‌లో అమోల్‌ను ఆర్థిక నేరాల విభాగం అధికారులు ప్రశ్నించారు. అనంతరం పీఎంఎల్‌ఏ కింద ఈడీ కూడా కేసు నమోదు చేసి ఆదిత్య ఠాక్రే సన్నిహితుడైన సూరజ్ చవాన్‌ను అరెస్ట్ చేసింది. ఇప్పుడు అదే కేసులో అమోల్ కృతికర్‌కు కూడా ఈడీ నోటీసులు జారీ చేసింది. కాగా, విచారణకు హాజరు కావడానికి మరికొంత సమయం ఇవ్వాలని అమోల్ కృతికర్ న్యాయవాది ఈడీ అధికారులను గురువారం కలిసి అభ్యర్థించారు.

### న్యాయవ్యవస్థపై రాజకీయ ఒత్తిళ్లు

**కోర్టు తీర్పులపై దుష్ప్రచారం స్వార్థమూకల పనే** › 7

**చర్యలు తీసుకోండి.. సీజేఐకి 600 మంది లాయర్ల లేఖ**



మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కొడంగల్‌లో ఓటు వేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

# అసైన్డ్ భూములకూ ప్రైవేటు ధర

## అభివృద్ధి పనులకు భూములు ఇవ్వండి

- ఫార్మాసిటీ ఏర్పాటుకు సహకరించండి
- కొడంగల్‌లో రైల్వేలైన్, సిమెంట్ ఫ్యాక్టరీ
- 6న తుక్కుగూడలో భారీ బహిరంగసభ
- అక్కడే మరో 5 గ్యారెంటీలు ప్రకటిస్తాం
- కొడంగల్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వినియోగం › 2